# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

శనివారం 11.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# జర్నలిజానికి అక్రిడిటేషన్ల చీడ

- ఫోర్త్ ఎస్టేట్‌ని మింగుతున్న అక్రిడిటేషన్ భూతం
- జర్నలిజం సర్వనాశనానికి సర్కార్‌దే బాధ్యత
- అంగట్లో సరుకుగా అక్రిడిటేషన్ల ప్రక్రియ
- రూ.20 నుంచి 50 వేల దాకా అమ్ముకుంటున్న వైనం




తెలంగాణ రాష్ట్రంలో అక్రిడిటేషన్ అనే భూతంతో యావత్ పాత్రికేయాన్నే సర్వనాశనం చేసే కుట్ర జరుగుతోంది.జర్నలిజానికి అక్రిడిటేషన్ అనేది ఎటువంటి గుర్తింపు కానేకాదు.యూనివర్సిటీ పట్టా అంతకన్నా కాదు.కానీ రేవంత్ సర్కార్ మాత్రం అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అంటూ ఒక ఉద్దేశపూర్వక దుష్ప్రచారానికి తెగబడింది.ఈ ప్రచారానికి కొన్ని జర్నలిస్టు సంఘాలు వంతపాడుతున్నాయి.దీంతో అంగట్లో అక్రిడిటేషన్‌కి భలే గిరాకీ ఏర్పడింది.అసలు జర్నలిజానికి సంబంధమే లేని వ్యక్తుల చేతుల్లోకి అక్రిడిటేషన్‌లు ఉన్నాయి.పెన్ను,పేపర్ ఇస్తే రెండు అక్షరాలు రాయలేని వారు కూడా రూ.20 వేల నుంచి రూ.40 వేల దాకా డబ్బులు వెచ్చించి అక్రిడిటేషన్‌ని కొనుక్కుంటున్నారు.ఇంత డబ్బులు చెల్లించి అక్రిడిటేషన్ అనే సంబంధం లేని కార్డును కొనుక్కుంటున్నారు? అనే ప్రశ్న వేస్తే..ఏం లేదు..అక్రిడిటేషన్ ఉంటే తమ వాహనాల మీద ప్రెస్ స్టిక్కర్లు వేసుకోవచ్చు..బార్లలో రాయితీలు దొరుకుతాయి..పిల్లల చదువుల్లో మాఫీలు ఉంటాయి.కుదిరితే ఇండ్ల జాగలు దక్కుతాయనే ఆశతో అసలు జర్నలిజానికి సంబంధం లేని వ్యక్తులు అక్రిడిటేషన్ అనే కార్డును కొని జేబులో ఉంచుకుని ఏకంగా సీనియర్ జర్నలిస్టులుగా మారిపోతున్నారు.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే అత్యున్నత వ్యవస్థని అంగట్లో కొనుకున్నే దౌర్భాగ్యానికి తెరలేపడం వెనక ప్రభుత్వమే ప్రధాన కారణంగా ఉండటం విచారకరం.జర్నలిజానికి మేలు చేస్తున్నామనే సాకుతో యావత్ పాత్రికేయాన్నే సర్వనాశనం అవడానికి రేవంత్ సర్కార్‌దే పాపం.తామేదే పాత్రికేయాన్ని ఉద్ధరిస్తున్నామని కొన్ని తొత్తు సంఘాలు ఈ పాపానికి వంతపాడున్నాయి. అసలెవడ్రా చెప్పింది..అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు అని? అసలు జర్నలిజం ముందు పుట్టిందా? అక్రిడిటేషన్ ముందు పుట్టిందా? నాటి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భరతమాత స్వేచ్ఛ కోసం ఎన్నో పత్రికలు పుట్టాయి.ఎందరో మహానుభావులు అక్షరాయుధాలను సంధించి జనంలో చైతన్యం తీసుకొచ్చారు.నాడు అక్రిడిటేషన్లు లేవు కదా? సర్కార్ ఇచ్చే రాయితీలకు ఏ జర్నలిస్టు నాడు ఆశపడలేదు కదా? మరి ఇప్పుడెందుకు అక్రిడేషన్ అనే ఎంగిలి మెతుకులను విసురుతూ యావత్ జర్నలిజాన్నే తమ గుప్పిట్లో ఉంచుకోవాలనే ఎత్తుగడ వేస్తున్నారు అంటే కేవలం ప్రజాస్వామ్యానికి కావలిగా ఉన్న ఫోర్త్ ఎస్టేట్ తమని ప్రశ్నించకుండా తమ పరిధి మీరకుండా ఉండటానికి అక్రిడిటేషన్ అనే తాడుతో తమ వాకిట్లో కట్టేసుకునే సర్కార్ వేసిన ఎత్తుగడ మాత్రమే.దీనికి కొన్ని తొత్తు జర్నలిస్టు సంఘాలు వంతపాడుతున్నాయి. ఇంకొన్ని ప్రచార యావ సంఘాలు అక్రిడేషన్ లేకుంటే మేం బతకలేం..అది ఉంటేనే మేం జర్నలిస్టులం అని ఈ ప్రచారానికి మరింత మెరుగులు దిద్దుతున్నాయి. మొత్తం మీద కోట్లాది మంది ప్రజల రక్షణకు పెద్ద దిక్కుగా ఉన్న జర్నలిజం అనే గొప్ప వ్యవస్థను కేవలం 30 వేల మంది అక్రిడిటేషన్ జర్నలిస్టుల చేతుల్లో ఉంచే దారుణమైన మోసం ప్రజలంతా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమాజంలో అన్ని ఇజాలు బతకాలంటే జర్నలిజం ఉండాల్సిందే.అది పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పత్రికలు,మీడియాలు పెరగాల్సిందే.పాత్రికేయులు పెరగాల్సిందే.అప్పుడే సమాజంలో ఏం జరుగుతుందో వెలుగులోకి వచ్చేది. అయితే ఇంతపెద్ద జనాభా ఉన్న రాష్ట్రంలో కేవలం 30 వేల మంది జర్నలిస్టులేనని మిగతా వారు కాదంటే ఎలా? అసలు అక్రిడిటేషన్లు అనేవి ఎవరి చేతిలో ఉన్నాయి? దాదాపు 90 శాతం రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నడుస్తున్న మీడియాల జర్నలిస్టులకే ఉన్నాయి? మిగతా 10శాతం అక్రిడిటేషన్లను అంగట్లో అమ్ముకునే దారుణమైన పరిస్థితిలోకి వెళ్ళాయి? మరి ఈ దౌర్భాగ్యాన్ని అరికట్టాల్సిన పాలకులే అక్రిడిటేషన్ అనే కార్డుకు గిరాకీ ఏర్పడేలా చేయడం జర్నలిజాన్ని పూర్తిగా నాశనం చేసే చర్యనే.అసలు అక్రిడిటేషన్ అనే కార్డుకు జర్నలిజానికి ఏం సంబంధం? జర్నలిజం అంటే తలా తోక తెలియని కొందరు అధికారులు , పోలీసులు అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అంటూ అత్యున్నతమైన పాత్రికేయ వ్యవస్థను అగౌరపర్చుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.ఒక్క పత్రిక ఉంటే పదివేల సైన్యం ఉన్నట్లే అని ప్రముఖ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వరరావు అనడంలో పాత్రికేయ వ్యవస్థ గొప్పతనం ఏంటో తెలుసుకోవాలి.అలాగే నేను అమెరికా అధ్యక్షుడిగా ఉండటం కన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటాన్నే గౌరవంగా భావిస్తా అని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు సెలవిచ్చారంటే జర్నలిజం గొప్పతనం ఏంటో అర్థం చేసుకోవాలి.మరి అంతటి ఔన్నత్యంగల ఫోర్త్ ఎస్టేట్‌ని అక్రిడిటేషన్ల భూతంతో కొద్దిమంది చేతిలోనే తమ మాట వినే వారి చేతిలోనే మొత్తం పాత్రికేయ వ్యవస్థనే ఉంచుతామని,దాన్ని కట్టడి చేస్తామని చూస్తున్న పాలకులు,కొన్ని జర్నలిస్టు సంఘాల కుటిల ఎత్తుగడలను ఎండగట్టాల్సిం దే.




ప్రజలకు జర్నలిజం అంటే కేవలం అక్రిడిటేషన్ కాదనే సత్యాన్ని చూపిం చాల్సిందే. జర్నలిజం గొప్పదనాన్ని వారికి వివరించాల్సిందే.ఈ బాధ్యతను ప్రతీ జర్నలిస్టు తీసుకోవాల్సిందే.సమాజంలో అన్ని వ్యవస్థలు తమ పరిధి విస్తరించాలని చూస్తుంటే ఇంత పెద్ద జనాభా ఉన్న రాష్ట్రంలో మాత్రం జర్నలిజం పరిధిని కుదించాలని చూస్తుండటం విస్తుపోయే అంశమే. వాస్తవానికి ప్రతీ గ్రామంలో ఒక నిఖార్సయిన పాత్రికేయుడు అంటే ఆ గ్రామం పూర్తిగా అభివృద్ధి చెందుతుందంటే అతిశక్తికాదు.అంతలా పాత్రికేయ వ్యవస్థని,జర్నలిస్టుల సంఖ్యని పెరిగేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాల్సిందిపోయి కొద్దిమంది చేతిలో మాత్రమే జర్నలిజాన్ని ఉంచుతామనే కుయుక్తులకు పాల్పడటం దుర్మార్గం.ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిజానికి చీడలా మారిన అక్రిడిటేషన్ వ్యవస్థనే పూర్తిగా రద్దు చేయాలి.వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత,చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి.ఒక్కసారి ప్రజాప్రతినిధిగా ఎన్నికయిన వారు జీవితాంతం ఫించన్లు అందుకుంటూ ఎలాంటి వేతనాలు అందకుండా ప్రజలకు,ప్రభుత్వానికి మధ్యవారధిగా ఉంటూ రాత్రింబవళ్లూ ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న అక్షరయోధులను అక్రిడిటేషన్ లేకపోతే జర్నలిస్టు కాదంటూ అగౌరపర్చడం క్షమించరాని నేరమే కాదు..ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.ప్రజాస్వామ్యానికి కావలిగా ఉన్న పాత్రికేయాన్ని కించపర్చితే అది సమాజాన్ని అవమానించినట్లే.ఎందుకంటే రేపటిరోజున ఎవరికి ఏ సమస్య వచ్చినా ఇప్పుడు జర్నలిజాన్ని అక్రిడిటేషన్ అనే కార్డును చూపించాలంటూ హేళన చేస్తున్న అధికారులు, ఖాకీలు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం వెలుగులోకి తీసుకొచ్చి పాలకుల మెడలు వంచే శక్తి కేవలం జర్నలిస్టుల సిరా చుక్కలకే ఉందనే విషయాన్ని గమనించాలి.

..........................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**


## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి**

**జెఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రకటన**

**వాస్తవం : హైదరాబాద్, ఏప్రిల్ 10:**





వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై జర్నలిస్టుల సంక్షేమ సంఘం పాటుపడుతుందని జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని బోడుప్పల్‌లో గల ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కమిటీని వారు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు లక్షపైనే ఉన్నారని కానీ ప్రభుత్వం కొంతమందికి మాత్రమే అక్రిడేషన్లు జారీ చేస్తూ మిగతావారికి అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది ఎటువంటి గుర్తింపు కాదన్నారు.అయినా కొందరు తాబేదారు యూనియన్లు, ప్రభుత్వ పెద్దలు కలిసి అక్రిడేషన్లు అనే బూచీని చూపించి మొత్తం పాత్రికేయ వ్యవస్థనే తమ గుప్పిట్లో ఉంచుకోవాలనే కుట్రతో అక్రిడేషన్ అనే రాయితీ కార్డును యూనివర్సిటీ పట్టాకన్నా అధికం అనే ప్రచారాన్ని చేపట్టిం దన్నారు.ఈ విషయాన్ని ప్రజలందరికీ తెల్సేలా జెఎస్ఎస్ పక్షాన చేస్తామన్నారు. అదేవి ధంగా జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్రిడేషన్ల ప్రక్రియ శాశ్వతం కాదని పేర్కొన్నారు. అక్రిడేషన్ ఒక్కటే జర్నలిస్టు సమస్య కాదని ఇంటి స్థలాల సమస్యతోపాటు హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో రాయితీల విషయం తదితర అనేక సమస్యలు న్నాయన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమస్యల సాధ నకు చేసే పోరాటాలకు జర్నలిస్టులు అందరూ ఏకతాటి పైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా తక్కెళ్ళపల్లి శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి రాజు, ఉపాధ్యక్షులుగా నూటంకి ప్రభాకర్, దుగ్గల ప్రకా ష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ యాదవ్, బత్తుల సతీష్,సోరుపాక రాజు, సామల విజయ్, మహిళా అధ్యక్షురాలుగా శాగంటి మంజులతో పాటు మరికొంతమందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటా మన్నారు.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బాలేశం, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెంగళూరుపై రాయల్స్‌దే పైచేయి

**వండర్‌కిడ్ వైభవ్ వీరవిహారం**

**రాణించిన జురెల్**

**గువాహటి:** క్రీజులోకి దిగితే బౌలర్ ఎవరన్నదీ లెక్కచేయకుండా బంతిని బౌలర్ల చేతుల్లో కంటే బౌండరీ లైన్ ఆవలే ఎక్కువసేపు ఉంచుతున్న వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీ (26 బంతుల్లో 78, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మరోసారి ఆకాశమే హద్దుగా చెలరేగడంతో రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్‌లో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. వైభవ్‌తో పాటు ధృవ్ జురెల్ (43 బంతుల్లో 81 నాటౌట్, 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) మరో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో ఆ జట్టు.. గువాహటిలో డిఫెండింగ్ చాంపియన్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరును 6 వికెట్ల తేడాతో ఓడించి అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఆర్సీబీ.. రజత్ పాటిదార్ (40 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు కోహ్లీ (16 బంతుల్లో 32, 7 ఫోర్లు), వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించడంతో 8 వికెట్ల నష్టానికి 201 రన్స్ సాధించింది.

రాయల్స్ విజయంలో వైభవ్ విన్యాసాలే హైలైట్. పవర్ ప్లేలో అతడు జురెల్ అండగా ఆర్సీబీ బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడటంతో ఛేదనను రాజస్థాన్ ధాటిగా ఆరంభించింది. ముంబైతో మ్యాచ్‌లో బుమ్రా, బౌల్ట్ వంటి బౌలర్ల భరతం పట్టిన వైభవ్.. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఆసీస్ అగ్రశ్రేణి పేసర్ జోష్ హాజిల్‌వుడ్‌కూ తన బ్యాటింగ్ ప్రతాపాన్ని రుచి చూపించాడు. జైస్వాల్ (13) త్వరగానే నిష్క్రమించినా భువీ తొలి ఓవర్లో రెండు బౌండరీలతో దంచుడుకు ముహూర్తం పెట్టిన వైభవ్.. మూడో ఓవర్ విసిరిన అభినందన్‌కు రెండు ఫోర్లు, సిక్స్‌తో స్వాగతం పలికాడు. ఆ తర్వాత బాధితుడు హాజిల్‌వుడే. ఆ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లకు తోడు డీప్ స్కేర్ లెగ్ మీదుగా బాదిన సిక్స్‌తో 19 రన్స్ వచ్చాయి.అదే ఊపులో ఈ బీహార్ కుర్రాడు భువీ ఓవర్లో రెండు భారీ సిక్స్‌లతో 15 బంతుల్లోనే ఈ సీజన్‌లో రెండో అర్ధశతకాన్ని సాధించాడు. పవర్ ప్లే ఆఖరు ఓవర్ వేసిన అభినందన్ ఓవర్లో జురెల్.. 4, 6, 4, 6, 4 బాదడంతో ఆరు ఓవర్లకు ఆతిథ్య జట్టు 97/1తో తిరుగులేని స్థితిలో నిలిచింది. డేవిడ్ ఓవర్లో రెండు సిక్స్‌లతో రెచ్చిపోయిన వైభవ్.. కృనాల్ 9వ ఓవర్లో లాంగాన్‌లో కోహ్లీ చేతికి చిక్కడంతో 108 పరుగుల (37 బంతుల్లోనే) రెండో వికెట్ భాగస్వామ్యా నికి తెరపడింది. కానీ అప్పటికే రాజస్థాన్ విజయం దాదాపుగా ఖాయ మైంది. హెట్‌మెయర్, కెప్టెన్ పరాగ్ విఫలమైనా జురెల్.. రవీం




ద్ర జడేజా (24బి) అండతో లాంఛనాన్ని పూర్తిచే శాడు. జడ్డూ, జురెల్ జోడీ ఐదో వికెట్‌కు 68 రన్స్ జోడించింది.

**ఏప్రిల్ 20న**

# బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి

**అదే రోజు భారీ బహిరంగ సభ**



సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముహూర్తం కుదిరింది. ఏప్రిల్ ఏప్రిల్ 20న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ అనుకుంటోంది.కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆళింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీ ఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం.

## పంతకాని సమ్మయ్యకు క్రీడాకారుల అభినందనలు



### భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష

వాస్తవం : కాటారం

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఇటీవల నియామకమైన పంతకాని సమ్మయ్యను కాటారం ప్రాంతానికి చెందిన షటిల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ, పంతకాని సమ్మయ్య ఏ పదవికైనా వన్నె తెచ్చే నాయకుడని అభినందించారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో షటిల్ క్రీడాకారులు ఉదరి లక్ష్మణ్, గడ్డం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, హోట్కార్ రమేష్ నాయక్, పున్నం రమేష్, బోడ రాజు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు సమ్మయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు నాగయ్యపల్లి యువకుడు నిశాంత్ ఎంపిక



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన యువ అథ్లెట్ రొండి నిశాంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బోయిన్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నిశాంత్, ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ నెల 11న హనుమకొండలో జరగనున్న అథ్లెటిక్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో నిశాంత్ పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ గంజి విశ్వనాథం వెల్లడించారు. గంగాధర మండలం మధురానగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నిశాంత్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నిశాంత్ పట్టుదల, క్రీడా నైపుణ్యం ఇతర విద్యార్థులకు ఆదర్శమని, రాష్ట్రస్థాయిలోనూ ఫెడరేషన్ కప్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు జి నరేష్, ఉపాధ్యాయులు బి రాజు, తదితరులు నిశాంత్‌ను అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన నిశాంత్‌పై నాగయ్యపల్లి గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## వేములవాడ రాజన్న క్షేత్రంలో సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక పూజలు




వాస్తవం : వేములవాడ

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో సినీ సందడి నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ హీరో సాయి ధరమ్ తేజ్ శుక్రవారం ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. భీమేశ్వరాలయ గర్భాలయంలో స్వామి వారికి జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో సాయి ధరమ్ తేజ్ పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి, ఆలయ మర్యాదల ప్రకారం శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని, తీర్థాన్ని అందజేశారు. మెగా హీరో రాక విషయం తెలుసుకున్న అభిమానులు, భక్తులు ఆలయ పరిసరాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. తనను చూడటానికి వచ్చిన వారందరికీ సాయి ధరమ్ తేజ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్షేత్ర దర్శనం తనకెంతో ప్రశాంతతను ఇచ్చిందని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర పరముఖులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో సుఖప్రసవం.. తల్లీబిడ్డలు క్షేమం

**తల్లికి ప్లేట్లెట్స్ తక్కువగా ఉండటంతో సిద్దిపేటకు రిఫర్**

**మార్గమధ్యంలోనే డెలివరీ నిర్వహించిన సిబ్బంది**

**తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన ఈఎంటీ పైలట్**

**అనంతరం గజ్వేల్ ఎంసిహెచ్‌కు తరలింపు...**

**తల్లి బిడ్డలు క్షేమం**

**ఈఎంటీ రాజు, పైలట్ భానుప్రసాద్**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

అత్యవసర సమయంలో వేగంగా స్పందించి తల్లి శిశువును కాపాడడం మా బాధ్యత అని 108 అంబులెన్స్ ఈఎంటీ రాజు తెలిపారు. సిద్దిపేట జిల్లా బూరుపల్లి గ్రామానికి చెందిన గర్భిణి మహిళ కల్పన (27) కు ప్రసవ వేదనలు రావడంతో కుటుంబ సభ్యులు గజ్వేల్ ఎంసిహెచ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా ప్లేట్లెట్స్ తక్కువగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. వెంటనే 108 అంబులెన్స్ ను సంప్రదించగా కుకునూరుపల్లి అంబులెన్స్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను సిద్దిపేటకు తరలిస్తున్న సమయంలో మహిళకు నొప్పులు అకస్మాత్తుగా తీవ్రమవడంతో మార్గమధ్యంలోనే ప్రసవం నిర్వహించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఏమాత్రం తడబడకుండా ఈఎంటీ రాజు పైలట్ భానుప్రసాద్ సమన్వయంతో అంబులెన్స్‌లోనే అత్యంత నైపుణ్యంతో సురక్షితంగా డెలివరీ నిర్వహించారు. కల్పన భర్త భరత్ కు పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. సిబ్బంది సమయస్ఫూర్తి వల్ల తల్లీబిడ్డలిద్దరి ప్రాణాలు కాపాడటం సాధ్యమైందని వైద్యులు పేర్కొన్నారు. అనంతరం తల్లి శిశువును గజ్వేల్ ఎంసిహెచ్ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ సిబ్బంది చూపిన సమయస్ఫూర్తి సేవా నిబద్ధతకు స్థానిక ప్రజలు ప్రశంసలు తెలిపారు.

## జాతీయ స్థాయి కబడ్డీ న్యాయ నిర్ణేతలుగా చిల్లీ మహేష్, రాగుల రమ్య

**సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు గర్వకారణం**

**భూపాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో అర్హత**

**రాష్ట్ర అసోసియేషన్ ప్రోత్సాహంతో ముందడుగు**

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అభినందనలు**





వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా క్రీడారంగానికి గర్వకారణంగా నిలుస్తూ చిల్లీ మహేష్, రాగుల రమ్య జాతీయ స్థాయి కబడ్డీ న్యాయ నిర్ణేతలుగా అర్హత సాధించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు చెందిన వీరు రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మహిళా, పురుషుల కబడ్డీ పోటీలలో ఎన్నో సంవత్సరాలుగా న్యాయ నిర్ణేతలుగా సేవలందిస్తూ విశేష అనుభవాన్ని సంపాదించారు. వారి ప్రతిభను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతల అర్హత పరీక్షకు పంపించారు. మధ్యప్ర దేశ్ రాష్ట్రం భూపాల్‌లో అమేచర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి రెఫరీ పరీ క్షలో వీరు ప్రతిభ కనబరచి అర్హత సాధించి జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతలుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా సి ద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రె డ్డి చిల్లీ మహేష్, రాగుల రమ్యలను అభినందించారు. జిల్లా కు చెందిన న్యాయ నిర్ణేతలు జాతీయ స్థాయికి ఎదగడం అ భినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు, న్యాయ నిర్ణేతలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంట నోళ్ళ శివకుమార్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు కూడా అభినందనలు తెలిపారు.

# పాఠశాలలోనే పంచాయతీ పాలన

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
### పంచాయతీ కార్యాలయం పూర్తయిన
### ప్రారంభానికి నోచుకోని భవనం

వాస్తవం : మాడుగులపల్లి

లక్షల రూపాయల ప్రజాధనంతో గ్రామపంచాయతీ భవనం నిర్మించిన అది ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో పాడుపడే స్థితికి చేరుకుంటుంది భవనం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభించడానికి ముందుకు రాకపోవడంతో గ్రామ పాలన పాఠశాల గదుల్లోనే సాగుతుండడం గమనార్హం....మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని సీత్యా తండా గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ భవనం పూర్తయి అందుబాటులో ఉన్నప్పటికీ దానిని వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో ప్రస్తుత పాఠశాల గదిలోనే కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు బడిగదులను పంచాయతీ అవసరాలకు వాడుతుండడంతో విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతుంది భవన నిర్మాణం పూర్తయి రంగులు వేసి నెలలు గడుస్తున్న ప్రారంభోత్సవం చేయడానికి నాయకుల ముహూర్తం కుదరడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు రాజకీయ కారణాలతో లేదా త




మ పేరు రాదనే ఉద్దేశంతో కొందరు నాయకులు అడ్డుపడుతున్నారా ? అనే అనుమానాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు భవనం పూర్తయి సిద్ధంగా ఉన్నా ప్రారంభించకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు సీత్యా తండా పంచాయతీ భవనాన్ని ప్రారంభించి పాలనను అక్కడికి మార్చాలని పాఠశాల గదులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు....పంచాయతీ కార్యదర్శి వివరణ.. వాస్తవం విలేకరి కాల్ చేస్తే గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం గురించి నాకేమీ తెలియదని అంతా ఎంపీడీవోకు తెలుసునని చెప్పడం జరిగింది.ఎంపీడీవోకి ఫోన్ చేస్తే కాల్ కట్ చేయడం గమనార్హం..

## భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వేలు తప్పనిసరి



### కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : కాటారం

కాటారం డివిజన్‌లో అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి శాఖలు సమన్వయంతో సంయుక్త సర్వేలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో కలిసి మండలాల వారీగా భూ సమస్యలు, బల్క్ భూ వివాదాలపై సమగ్రంగా చర్చించారు.భూ వివాదాల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దుల నిర్ధారణలో స్పష్టతకు సంయుక్త సర్వేలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయం పెంచాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసును పారదర్శకంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎఫ్‌డీఓ సంపత్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ బహుమతి 50,000/- ద్వితీయ బహుమతి 25000/- నగదు, షీల్డ్

వాస్తవం : వేములవాడ

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పట్టణంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు అన్నారు. రెండవ బైపాస్ లో క్రీడ ప్రాంగణమును పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిట క్రికెట్ పోటీలు నియోజకవర్గం ఇన్చార్జి చల్మేడ లక్ష్మీ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రీడల పట్ల ఆకర్షితులై పోటీపడాలనీ సూచించారు.కెటిఆర్ యువకులకు, క్రీడలకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని,వేసవి సెలవుల నేపథ్యంలో యువతకు ఈ పోటీలు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి 50,000/- ద్వితీయ బహుమతి 25000/- వేల చొప్పున నగదు ప్రోత్సాహకంతో పాటు



షీల్డు అందజేయనున్నట్లు వివరించారు..... అనంతరం జట్ల పేర్లను నమోదు చేసుకున్నారు..... 28 వార్డులకు గాను రెండు వార్డులకు ఒక్క టీం చొప్పున 14టీంలతో డ్రా లు తీసి షెడ్యూల్ ప్రకారం ఆడించనున్నట్లు తెలిపారు సినియర్ క్రికెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి,రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు, జోగిని శంకర్,నాయకులు గూడూరు మధు,వాసాల శ్రీనివాస్,గుడిసె సదానందం,రేగుల రాజేశం,మామిండ్ల కనకయ్య,పబ్బ మహేశ్,మిర్యాల సంతోష్,జంగిటి సంజీవ్,మఠెన సందిప్,లింగం రాకేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌ను సత్కరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



వాస్తవం : రామగిరి

శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన కాట సత్యం ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

### ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం
### ప్రతిమ ఫౌండేషన్ మెగా హెల్త్ క్యాంప్ విజయం

వాస్తవం : వేములవాడ

ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల తమ అంకితభావాన్ని మరోసారి చాటుతూ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రం, వేములవాడలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహించబడగా, స్థానిక ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్. చెన్నమనేని వికాస్, డా.దీప మాట్లాడుతూ...., సమాజ సేవే తమ ధ్యేయమని, ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని వైద్య విభాగాల నిపుణుల సహకారంతో నిర్వహించిన ఈ క్యాంప్‌లో సుమారు 563 మంది రోగులు నమోదు కావడం ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నా






రు. అలాగే అత్యవసరమున్న 52 మంది రోగులకు ప్రతిమ హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగింది.వైద్య రంగంలో ఉన్న లోటుపాట్లను భర్తీ చేస్తూ, గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలను తీసుకువెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం ఒక కీలక అడుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ వేములవాడ టౌన్ కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్, బోనాల సాగరిక-శివ, చిన్న ముత్యం, తోట రాజు,రాజశేఖర్, హరీష్,బండ మల్లేశం,గోపు బాలరాజు,రేగుల సంతోష్ బాబు,వివేక్ రెడ్డి,కట్కం శ్రీనివాస్, బచ్చు వంశీ, రేగుల రాజకుమార్,బిళ్ళ కృష్ణ, మ్యాకల చిన్నయ్య, గుడిసె మనోజ్,లాల రాజశేఖర్, సార్ల చారి,చిట్యాల రాజు మరియు మండల అధ్యక్షులు పరమేష్,శేఖర్ గౌడ్, విజేందర్ హాస్టల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

వాస్తవం



# నిత్యం యోగా సాధన చేయాలి

**యోగాసనాలు, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు**

**జీవితంలో భాగం చేసుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రోజూ యోగా సాధన చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరు రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు.యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఇతర అన్ని వివరాలతో ఆన్లైన్లో కూడా ఎన్నో వీడియోలు, గురువుల ద్వారా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.






# ఉప కాలువలు పూర్తయితే పచ్చని పంటలతో కళకళ

**ఉప కాలువల నిర్మాణంపై ప్రభుత్వం**

**తక్షణమే దృష్టి సారించాలి**

**అసెంబ్లీలో సాగునీటి సమస్యపై గళమెత్తా**

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

వాస్తవం : దౌల్తాబాద్

ఉప కాలువల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతమంతా పచ్చని పంటలతో కళకళలాడుతుందని, ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని గువ్వలేగి గ్రామంలో సిద్దిపేట ఆర్డీవో సదానందంతో కలిసి రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప కాలువల నిర్మాణం, భూసేకరణ, పరిహారం వంటి అంశాలపై రైతులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీరు వస్తేనే నేల బతుకుతుందని, నేల బతికితేనే రైతు బతుకుతాడని, రైతు బతికితేనే దేశం బలపడుతుందని పేర్కొన్నారు. ఉప కాలువల నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి పనికాదు, అది రైతు జీవితానికి నూతన శ్వాసనిచ్చే కీలక కార్యక్రమమని, పల్లె ప్రగతికి బలమైన పునాది అని తెలిపారు. ఈ కీలక అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని అసెంబ్లీ వేదికగా సాగునీటి సమస్యపై ఘాటుగా గళమెత్తినట్లు తెలిపారు.అసెంబ్లీలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ, ఉప్పరపల్లి కెనాల్, దుబ్బాక కెనాల్ సాగునీటి సమస్యలను ప్రస్తావించి రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ప్రాజెక్టులు నిర్మించడంతో చెరువులు, కుంటలు నిండాయని, ఇప్పుడు ఉప కాలువల నిర్మాణం పూర్తి చేయడం ద్వారా సాగునీటి సదుపాయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కాలువల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ, పరిహారం అంశాలపై సమావేశంలో రైతులతో చర్చ జరిపి వారి అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. గతంలో రూ.3 లక్షల 42 వేల పరిహారం మాత్రమే ఇవ్వడంతో కొంతమంది రైతులు అంగీకరించగా, మరికొంతమందికి రూ.7 లక్షలకుపైగా పరిహారం రావడంతో రైతులు ఒప్పుకోకపోవడంతో ఆ మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం పరిహారం పెంపు కోసం ప్రభుత్వం, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. రైతులకు కనీసం రూ.10 లక్షలకు పైగా పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప కాలువల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం మొత్తం పచ్చని పంటలతో కళకళలాడుతుందని, రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.రైతుల కష్టాలు కేవలం వినిపించుకునే మాటలు కాదని, వాటిని పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, రైతులు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. అధికారులు ఉప కాలువల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రహీముద్దీన్, తహసీల్దార్ చంద్రశేఖర రావు, ఎంపీడీవో అఫ్జల్, ఎంపీఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అల్లి శేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

వాస్తవం : మంచిర్యాల

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు.అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వాస్తవం : మంచిర్యాల

భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రపంచ వరల్డ్ హోమియోపతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని చెప్పారు.కీళ్ల నొప్పులు, డయాబెటిస్ (మధుమేహం), రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన అనరాసి నర్సింహులు తన ఆటోలో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా, అనుమతి లేకుండా తరలిస్తుండగా అధికారులు రాగట్లపల్లి గ్రామం వద్ద పట్టుకున్నారు.ఈ సందర్భంగా సుమారు 06 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం నిందితుడిని ఆటోతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై కె. రాహుల్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను నాప్స్ క్లబ్ చైర్మన్ కోడూరి రవీందర్రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకుడు తోట ఆగయ్య పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ క్రీడలు యువతకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.50,000 నగదు, రెండో బహుమతిగా రూ.20,000 నగదు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పలు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నా యి.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన నిర్వహించిన అర్ సి పురం ట్రాఫిక్ పోలీస్‌లు



వాస్తవం : శేరిలింగంపల్లి

ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు ఈరోజు మంజీరా పైప్‌లైన్ రోడ్ వద్ద హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల తల గాయాల తీవ్రత గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రాణనష్టం నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు. దేశవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మరణాలు తల గాయాల వల్లనే సంభవిస్తున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి వారికి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్. విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని, హెల్మెట్ వాడకం ద్వారా అనేక ప్రమాదాల్లో ప్రాణాలు నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాములు, ఎస్సై జి. మల్లన్న, ఏఎస్సై మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఆర్. విద్యా సాగర్ రెడ్డి ఇన్స్పెక్టర్, ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.

# ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయాలి



### కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : కాటారం

కాటారం: కాటారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయన్న అంశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని సూచించారు.గుత్తేదారు పనులు వేగవంతం చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాటారం ఆర్టీసీ బస్ షెల్టర్ స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరగా, ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల అధికారి రఘు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏకే తండాలో గిరిజన యువతిపై గ్యాంగ్ రేప్, హత్య కలకలం

### బీజేపీ నేత డా.వన్నాల వెంకటరమణ డిమాండ్



వాస్తవం:రాయపర్తి (వర్ధన్నపేట)

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏకే తండాలో గిరిజన యువతి పై సామూహిక అత్యాచారం, అనుమానాస్పద హత్య ఘటన సమాజాన్ని కలవరపరుస్తోంది ఈ దారుణ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. వన్నాల వెంకటరమణ వర్ధన్నపేట ఇల్లంద గ్రామం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఖచ్చితమైన, పారదర్శక విచారణ డిమాండ్ చేశారు.ఏకే తండాకు చెందిన మహేశ్వరిని రావూరు తండాకు చెందిన నలుగురు యువకులు గంజాయి మత్తులో కిడ్నాప్ చేసి గ్యాంగ్ రేప్ చేసి ఉరివేసి చంపారని కుటుంబం ఆరోపిస్తోంది ఈ ఘటన గిరిజన మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణలో వైఫల్యం చెందిందని డా. వెంకటరమణ విమర్శించారు నిందితులపై రాజకీయ ఒత్తిళ్లు లేకుండా కఠిన శిక్ష విధించాలని, భవిష్యత్‌లో ఇలాంటి దుర్ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, కార్యదర్శి రాయపురం కుమారస్వామి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ టౌన్ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, ఇల్లంద శక్తి కేంద్రం ఇన్‌చార్జి సట్ల అనిల్, జోగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఆర్జీ త్రీ జి.యం కు వినతి పత్రం



వాస్తవం : రామగిరి

శుక్రవారం ఆర్జీ త్రీ పరిధిలోని సెంటనరీ కాలనీ లో హెచ్.డి.ఎఫ్.సి ఏటియం ఏర్పాటు చేయాలని ఐ.ఎన్.టి.యూ.సి కాంట్రాక్టు వర్కర్స్,అవుట్ సోర్స్ సింగరేణి యూనియన్ పరంగా జీఎంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్మికులకు ఇతర ఏటీఎంలో డబ్బులు డ్రా చేసినప్పుడు గాను లిమిట్ దాటిన లావాదేవిలకు చార్జిలు వసూలు చేస్తున్నాయి గనుక హెచ్.డి.ఎఫ్.సి.ఏటిఎమ్ తొందర్లో ఏర్పాటు చేయాలని బ్రాంచ్ మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని జి.యం హామీ ఇవ్వడం జరిగింది.ఆర్ జీ త్రీ పరిధిలో పని చేస్తున్న టువంటి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మధ్యాహ్నం చల్లా ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ త్రీ యూనియన్ ఐఎన్టీయూసీ కాంటాక్ట్ వర్కర్స్ ఏరియా ఇన్చార్జ్ మబ్బు శంకర్,జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

### అహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ
### పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దౌల్తాబాద్

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లింగరాజు పల్లి గోవిందా పూర్ పోసాన్పల్లి ఉప్పరపల్లి దౌల్తాబాద్ గ్రామాల్లో సిసి రోడ్లు పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడం కోసం కృషి చేస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాల ప్రహరీ గోడలు, అంగన్వాడి భవనాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గ్రామాల్లో సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.అనంతరం గ్రామంలోని సీసీ డ్రైనేజీ, పాఠశాల ప్రహరీ గోడ, అంగన్వాడి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన గ్రామపంచాయతీ భవనం పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అహ్మద్ నగర్ గ్రామపంచాయతీ భవనం పూర్తి చేయడానికి అదనంగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు.గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రహీముద్దీన్, మండల యువజన అధ్యక్షుడు నర్ర రాజేందర్, రాయపోల్ మాజీ జడ్పిటిసి యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్



వాస్తవం : శంకరపట్నం

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శిగా దామెర అశోక్ కుమార్ తో పాటు మరి కొంతమందిని నియామకం చేసినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఆరేపల్లి ఓదెలు అధ్యక్షతన నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా దామెర అశోక్ కుమార్, కార్యదర్శిగా మేరుగు సురేష్ , సంయుక్త కార్యదర్శి కొయ్యడ రాకేష్,మండల కోశాధికారి దాసారపు కళ్యాణ్ ప్రచార కార్యదర్శి కనకం కుమార్, నియామకము చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు రవి తెలిపారు ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఓదెలు, ఉపాధ్యక్షులు దండు సమ్మయ్య, జిల్లా కార్యదర్శి దేవునూరి కిష్టయ్య, కొయ్యడ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### టి.జి.ఎస్.ఆర్.టి.సి మంథని డీఎంకు వినతి పత్రం అందజేత



వాస్తవం : మంథని

ఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డిఎంకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగాల కుదింపు పేరుతో బస్టాండ్,డిపోలో పనిచేస్తున్న మహిళ స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు.ప్రతి రోజు పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉన్న కష్టజీవులను తొలగించి వారి పొట్ట కొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో డిపో ,బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రంగా చేస్తున్న కష్టజీవులను తొలగించడం అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేయడమే అని అన్నారు.ఆర్టీసీ యాజమాన్యం కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన స్వీపింగ్ కార్మికులను యధావిధిగా కొనసాగించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏల్పుల సురేష్,స్వీపింగ్ కార్మికులు, రాజేశ్వరి,వెంకటమ్మ,రాజేశ్వరి, కార్మికులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



వాస్తవం : జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం హబీబ్ ఫాతిమా నగర్ లొ 44 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను శుక్రవారం పరిశీలించారు మాజీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి.ఈ సందర్భంగా సి.ఎన్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలొ డివిజన్ నాయకులు, బస్తి వాసులు పాల్గొన్నారు.

## లక్ష్మణ చందాలో హిందూ సమ్మేళనం



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణచాంద మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విశ్వ ఆత్మానందగిరి స్వామీజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన మరియు భరతమాత పూజ కార్యక్రమం చేసి సామూహికంగా వందేమాతర గేయం ఆలపించడం జరిగింది . అదేవిధంగా మహిళల ద్వారా సామూహిక కుంకుమార్చన జరిగింది స్వామీజీ మాట్లాడుతూ కులవ్యవస్థ హిందూ సమాజాన్ని బలహీనపరుస్తుందని ఏకీకృత హిందూ సమాజం కోసం కులభేదాలు తొలగిపోవాలని హిందువులందరూ సంఘటితంగా ఉండాలని హిందూ ధర్మం సంస్కృతి మరియు సాంప్రదాయాలను బలమైన హిందూ సమాజాన్ని భావితరాలకు అందించాలని కోరారు. ఆర్ యస్ యస్ తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ శివ శంకర్ గారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని కొనియాడారు లవ్ జిహాదులు అత్యాచారాలు హిందువులపై దాడులు పెరుగుతున్నాయన్నారు తల్లిదండ్రులకు హిందూ ధర్మానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారు ఈ తీరు మారాలి మన కుటుంబ వ్యవస్థ బలపడాలి అందుకే సమాజంలో పంచ పరివర్తన (సామాజిక సమరసత కుటుంబ ప్రబోధన్ పర్యావరణ పరిరక్షణ స్వదేశీ జీవనశైలి మరియు పౌర విధులు) వంటి అంశాల ద్వారా ఆరోగ్యకరమైన సంస్కారవంతమైన సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు బ్రహ్మాండి గంగాధర్ గారు ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిన్నయ్య కోశాధికారి శ్రీనివాస్ సంతోష్ కార్యదర్శులు అశోక్ గంగాధర్ ఆర్ యస్ యస్ జిల్లా శారీరక్ ప్రముఖ్ రాంపూర్ హన్మాండ్లు, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య, సాగర్ రెడ్డి, మహేందర్, యూత్ సభ్యులు, మహిళలు మరియు లక్ష్మణ చందా, తిరుపెల్లి,చామనపల్లి,చింతల్ చందా, పొట్ట పెల్లి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 26వ తేదీ నుంచి స్వీయ గణన

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఈ నెల 26వ తేదీ నుంచి స్వీయ గణన ప్రక్రియ మొదలు కానున్నదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జన గణన 2027లో భాగంగా మొదటి దశ ఇండ్ల గణనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర జనాభా గణన కార్యాలయము జేడీ సుబ్బరాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు, ఆర్డీవోలు, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో శుక్రవారం ప్రిన్సిపల్ గణన అధికారి, జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ...ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు.సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జనాభా గణన మొదటి దశకు సంబంధించి శిక్షణ తరగతులు ఈ నెల 20 వ తేదీ నుంచి నిర్వహించనున్నారని వెల్లడించారు. సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్ బ్లాక్



క్రియేషన్, కార్వింగ్ ఈ నెల 11వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నెల 16 వ తేదిన జిల్లాలో ఇప్పటికే ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లుగా నియమించిన వారికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, సరైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ సమావేశంలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మాదవానంద స్వామి పాదుక పూజ



## సిద్ధి వినాయక టౌన్ షిప్‌లో స్వామిచే పూజలు

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని సిద్ధి వినాయక టౌన్షిప్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో మాధవానంద సరస్వతి కరకమములచే మహా పూజ కార్యక్రమం నిర్వహించారు. చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాధవానంద స్వామి హాజరై ముందుగా అక్కడ ఉన్న బయటి హనుమాన్లు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం టౌన్షిప్ ను శుద్ధిచేసి పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇక్కడ హాజరైన భక్తులు స్వామివారికి పాదుకపూజ నిర్వహించారు, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి కమిషనర్ రవీందర్ మున్సిపల్ కౌన్సిలర్లు పట్లూరిశివ శేఖర్, ప్రదీప్ గౌడ్, సై లేని, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ, కాంగ్రెస్ నాయకులు దుద్దాల శ్రీనివాస్ పులుగం శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

## ఉత్తేజాన్ని కల్పించిన శ్రీ పెద్దమ్మ పండగ

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ పెద్దమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ముదిరాజు కులస్తులు ముత్తైదువులు ఇంటికో బోనం వండి అలంకరించి పూజలు చేసి దప్పుల వాయిద్యాలు దాయతమ్ముల మంత్రోత్సచ్చరణలు దండకలతో ఊరేగింపుగా శ్రీ పెద్దమ్మ గుడికి తరలివచ్చి మొక్కులు సమర్పించారు. దాయతమ్ములు శ్రీ పెద్దమ్మ, పెద్దిరాజు వేశాలతో ఒళ్ళు దద్దరింజేలా ప్రదర్శన నిర్వహించడంతో ఊరంతా ఉల్లాసాన్ని కల్పించింది. ముదురాజు కులస్తుల బోనం సమూహంలో బస్టాండ్ సమీపంలో గావు పెట్టారు. అనంతరం పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ పెద్దమ్మ ఆలయం చుట్టు మేకతో ప్రదిక్షణం నిర్వహించి గావు పెట్టారు.కులదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లికి ఐదేళ్లకోసారి నిర్వహించే సిద్దోగం నిర్వహించడం ఆనవాయితీ కొనసాగుతుంది. ఈసారి ప్రత్యేకంగా శ్రీ పెద్దమ్మతల్లి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ పండుగను గ్రామదేవతల పూజారులు గొట్టె రామ



కృష్ణ, మనోహర్ లతో బృందంతో సంప్రదాయంగా శాస్త్రవేత్తంగా వైభవంగా నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ పండుగ సందర్భంగా చెరువు వ్యాపారాలు ఆలయ ప్రాంగణంలో దుకాణాలు ఏర్పాటు. చిన్న పెద్ద వ్యత్యాసం లేక ప్రతి ఒక్కరు పండుగ బోనాల్లో పాల్గొని ఇష్టమైన ఈ పెద్దమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధు, రాజకీయపక్ష నాయకులు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు. శ్రీ పెద్దమ్మ పండుగ కార్యక్రమానికి ముదురాజు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి



వాస్తవం : అందోల్

జేఎస్ఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ను అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ రియల్ వ్యాపారులు సురోత్తం రెడ్డి, సార శివ కుమార్ ఆధ్వర్యంలో జోగిపేట సూపర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో 8 టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ,కౌన్సిలర్లు, శివ శేఖర్, పట్లోళ్ల ప్రవీణ్, నాని, పట్లోళ్ల శ్రీనివాస్, అరుణ్, రాజశేఖర్, గూడెం మల్లయ్య, సై లేని, నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్, రామకృష్ణ,నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

వాస్తవం : దౌల్తాబాద్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సర్పంచులు గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందేలా చర్యలు తీసు



కోవాలని, ప్రతి శాఖ అధికారులు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. మండల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ప్రశాంతత ముఖ్యం

## రవి కాంత్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రతి చిన్న విషయాలపై ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగడం సబబు కాదని జీవితానికి మానసిక ప్రశాంతత కూడా ముఖ్యమని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కారం గ్రామంలో రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రవి కాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సాధ్యనమైనంతవరకు ప్రతి చిన్న విషయాన్ని కేసుల దాకా లాగొద్దని సూచించారు. ఉచిత న్యాయ సలహాలు, సూచనలకు రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించాలన్నారు. సంస్థ సూచనలను పాటించి సరైన నిర్ణయాలను తీసుకోవాలని తెలిపారు. స్థానిక సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సివిల్ తగాదాలకు న్యాయస్థానాలను ఆశ్రయించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకునే జాగ్రత్తలే మనకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి రెడ్డి, సర్పంచ్ రోహిత్ కుమార్ డాక్టర్లు దివ్య శ్రీ, సుమిత్ర, రాజేంద్రనగర్ బారాసోసియేషన్ కార్యదర్శి నరసింహ చారి, రాజేందర్ రెడ్డి, నరేష్ గౌడ్, సంజీవ బాల్రెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.




# ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



వాస్తవం : హుస్నాబాద్

తెలంగాణ మోడల్ స్కూల్ లో 2026 -- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఈనెల 19న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలంగాణ మోడల్ స్కూల్ హుస్నాబాద్ ప్రిన్సిపల్ కె. విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా 6వ తరగతికి ఉదయం గం.10:00 నుండి మధ్యాహ్నం గం.12:00 వరకు నిర్వహించబడుతుందని, అలాగే 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం గం.2:00 నుండి సాయంత్రం గం.4:00 నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 10 నుండి telanganams.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులందరూ హుస్నాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు. ప్రవేక్ష పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పకుండా ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు, వాటర్ బాటిల్ మినహా ఇతర సామాగ్రిని పరీక్షా హాల్ లోకి అనుమతించబడవని తెలియజేశారు. కాబట్టి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పక్కాగా అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించే కార్యక్రమాలపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ,దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గ్రామ,పట్టణ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని,ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా వాహనదారులతో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించాలన్నారు.విద్యార్థులకు హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించలన్నారు.ప్రజల్లో రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచేందుకు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ ద్వారా ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించేలా పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేవలం జరిమానాలు విధించడం కాకుండా, కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించడం ద్వారా కూడా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి,రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వారి కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షిస్తూ, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయించేలా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.అలాగే, నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి, అటువంటి వ్యక్తులపై ఉన్న షీట్స్ తొలగించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, సి.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన



వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండల పరిధిలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్, ఉప సర్పంచ్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

# విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్న జిల్లా కలెక్టర్

## పెద్దూర్‌లో ఉన్న కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

వాస్తవం: సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ముందుగా మెనూ చార్ట్ పరిశీలించారు. నేరుగా డైనింగ్ రూమ్ వద్దకు చేరుకొని.. ప్లేట్ తీసుకుని విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు.మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడం, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలు చేశారు. మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# కాటారం మండల డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





వాస్తవం : కాటారం

కాటారం మండలంలో డిటిఎఫ్ మండల మండలి సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి అధ్యక్షతన, ఎన్నికల అధికారి ఎ. భోజ్యా నాయక్, ఎన్నికల పరిశీలకులు సుదర్శనం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బానోత్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి మోహన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి. ఫణిధర్, యం. నాగరాజు (తెలంగాణ మోడల్ పాఠశాల), జి. శైలజ (గిరిజన సంక్షేమ నివాస పాఠశాల) ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా యం. వెంకటస్వామి, పి. కవిత (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం), బి. గణపతి నాయక్, పి. నర్సయ్యలు ఎంపికయ్యారు. జిల్లా మండలి సభ్యులుగా ఎ. లక్ష్మణ్ నాయక్, ఎ. భాగ్యలక్ష్మి, జె. కరుణాకర్ రావు, పి. రమణ రెడ్డి, ఎ. భోజ్యా నాయక్, జె. రాజన్న, కె. రాజేశం ఎన్నికయ్యారు. లెక్కల పరిశీలన కమిటీ కన్వీనర్‌గా ఎ. కృష్ణవేణి, సభ్యులుగా కె. కల్పన, ఎం.డి. పర్వీన్ నియమితులయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వేతన సవరణలు, పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, జనగణన విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని, సీనియారిటీ ప్రకారం విధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా లక్ష్మణ్ నాయక్, జె. కరుణాకర్ రావు తదితరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంలో మిరియాల్కార్ శ్రీనివాస్‌కు చోటు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంలో మిరియాల్కార్ శ్రీనివాస్‌ను కార్యదర్శిగా నియమించారు. పార్టీ నాయకత్వం ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. శ్రీనివాస్ గతంలో కావునూరు సర్పంచ్‌గా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పలు పదవుల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. ఆయన చేసిన సేవలను పరిగణలోకి తీసుకుని జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా మిరియాల్కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



## చిక్సిత కోసం 2,50,000 ఎల్వోసి అందజేత

వాస్తవం : మంథని

తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మంథని పట్టణానికి చెందిన కంద్రకుట్ట చంద్రిక కి 2,50,000 వేల ఎల్వోసి మంజూరు చేసి ఇప్పించారు. అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి ఎల్వోసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులకి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్వోసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి, జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110